పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# నేడు జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జులై 25** :జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 26న ( శనివారం) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వ హించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి.నారా యణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపా రు. జడ్పీ ఛైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి.హాలులో మరియు జడ్పీ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికలతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

# శక్తి యాప్ పట్ల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన





- సాంకేతికత వినియోగం గురించి దిశా నిర్దేశం
- కేసుల దర్యాప్తులో సాంకేతికతను
- సద్వినియోగం చేసుకోవాలి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 25.** :జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,జూలై 25న జూమ్ మీటిం గు నిర్వహించి, శక్తి టీమ్స్ పనితీరు, రిపీటెడ్ నిందితులు, మహిళల అదృశ్యం, గంజాయి కేసులను, ఫైనాన్సియల్ దర్యాప్తు, నాన్ బెయిల బుల్ వారంట్ల ఎగ్జిక్యూషను సమీక్షించి, పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించాల్సిన విధు లు, సాంకేతికత వినియోగం గురించి దిశా నిర్దేశం చేసారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, - మాట్లాడుతూ శక్తి యాప్ పట్ల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు శక్తి బృందాలు, స్థానిక పోలీసులు, మహిళా సంరక్షణ పోలీసులు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లాఎస్పీ ఆదేశించారు. ప్రతీ స్కూల్, కాలేజ్ లను సందర్శించాలని, స్కూల్లో చురుకుగా ఉన్న విద్యార్థులతోను, ఉపాధ్యా యులతో శక్తి వారియర్స్ టీమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. శక్తి వారియర్స్ టీంలో సమస్యను పరిష్కరించే నేర్పు ఉన్న విద్యార్థిని శక్తి లీడ్ వారియర్గా ఎంపిక చేయాలన్నారు. శక్తి బృందాలు విస్తృతంగా స్కూల్స్, కాలేజ్స్ సందర్శించే విధంగాను, శక్తి యాప్ వినియోగం పట్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినులకు వివరించాలన్నారు. విద్యార్థినులకు స్వీయ రక్షణ పొందేందుకు అవసరమైన టెక్నిక్స్ ను నేర్పించేందుకు ఒక మహిళను నియమించామ ని, వారి సహకారంతో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రిపీటెడ్గా నేరాలకు పాల్పడు తున్న నిందితులపై నిఘా ఏర్పాటు చేయాలని, మళ్ళీ మళ్ళీ నేరాలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ తరహా నిందితుల కదలికలపై నిఘా పెట్టేందుకు హిస్టరీ షీట్లును ప్రారంభించాలన్నారు. ఇప్పటికే హిస్టరీ షీట్లు కలిగిన నిందితులపై గల కేసుల ప్రస్తుత స్థితి, కోర్టు విచారణలో ఉన్న కేసుల్లో ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. రిపీటెడ్ నేరస్థుల నేర ప్రవృత్తిని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించి చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.నాన్ బెయిలబుల్ వారంట్లు, పోయిన వాహనాలను, మిస్సింగు వ్యక్తులను గుర్తించేందుకు, సైబరు క్రైం, గంజాయి కేసుల్లో లభించిన చిన్న చిన్న ఆధారాలతో సాంకేతి కతను వినియోగించి కేసుల మిస్టరీని చేధించా లని అధికారులను ఆదేశించారు. దర్యాప్తుకు ఉపయోగపడే సాంకేతికత పట్ల అధికారులు అవగాహన పెంచుకొని, సాంకేతికతను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. 7సం.లకు పైబడి శిక్షలు విధించబడే అన్ని కేసుల్లో రికార్డు చేసిన వీడియోలు, ఫోటోలను ఈ-సాక్ష్య యాప్లో అప్లోడు చేయాలన్నారు. ఈ-సాక్ష్య యాప్ ను ప్రతీ దర్యాప్తు అధికారి వినియోగించాలని
ఆదేశించారు. 20కిలోల కంటే ఎక్కువగా గంజాయిని సీజ్ చేసిన ఎన్.డి.పి.ఎస్. కేసుల్లో నిందితులు సంపాదించిన అక్రమ ఆస్తులపై దర్యాప్తును మమ్మరం చేయాలన్నారు. ఈ తరహా కేసుల్లో డ్రగ్స్, గంజాయి వ్యాపారంతో నిందితులు, ఇతర కుటుంబ సభ్యులు, బినా మీల పేరున ఎక్కడెక్కడ ఆస్తులను సంపాం దించినది గుర్తించి, ఫైనాన్సియల్ దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. అదే విధంగా నమోదైన గంజాయి కేసుల్లో పిట్ ఎన్.డి.పి.ఎస్.చట్టంను ప్రయోగించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చెయ్యాలని, పరారీలో ఉన్న ఎన్.బి.డబ్ల్యు. వ్యక్తులకు ష్యూరిటీగా
నిలిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసు స్టేషను బిల్డింగు మరియు పరిసరాల్లో అమర్చిన సిసీ కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికా రులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దర్యాప్తులో ఉన్నలాంగ్ పెండింగు కేసుల్లో పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఆచూకీ లభించని నిందితులను గుర్తించేందుకు సాంకేతికతను వినియోగించా లని అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగేందుకు అవకాశం ఉన్న పాత బిల్డింగులు, శివారు ప్రాంతాలను గుర్తించి నిఘా పెట్టాలన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎటు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత లైన్స్ డిపార్టు మెంటు అధికారులతో మాట్లాడి లైటింగు ఏర్పాటు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

ఈ జూమ్ మీటింగులో అదనపు ఎస్పీ పి.సౌ మ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, జి.భ వ్యారెడ్డి, ఎం.వీరకుమార్, ఆర్.గోవింద రావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బీ సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి, పలువురు సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింహగిరిపై శ్రావణ మాసం సందర్భంగా విశేష పూజలు







**సింహాచలం, పెన్ పవర్, జులై 25 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం నందు శ్రావణ మాసం సందర్భంగా శ్రావణమాస శుక్రవార విశేష పూజలు ప్రారంభమయ్యాయి. శ్రావణమాసం మొదటి శుక్రవారమైన ఈ రోజు, శ్రీ సింహవల్లి తాయారు సన్నిధిలో లక్ష్మీపూజ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఉదయం 7:00 గంటల నుండి 9:00 గంటల వరకు జరిగిన ఈ పూజా కార్యక్రమంలో సుమారు 10 జంటలు పాల్గొని స్వామివారి కృప పొందారు. అలాగే, శ్రావణ మాసంలో ప్రతి శు క్రవారం సాయంత్రం 5:00 గంటలకు అమ్మవారికి సహస్రనామార్చన నిర్వహించబడుతుంది. అనంతరం బేడా మండపం తిరువీధి కార్యక్రమం సాయంత్రం 6:30 వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనుంది. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృప పొందవచ్చని తెలిపారు.

# వర్షాలకు కొట్టుకుపోయిన అరగడపల్లి రోడ్డు





- ప్రయాణానికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ అరగడా పల్లి గ్రామానికి వెళ్లే రహదారి వర్షానికి కొట్టుకుపోవటంతో వాహన చోటకులు ఇబ్బంది పడుతున్నారు. అరగడ పల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించడంతో ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి అధికారులు స్పందించారు. అయితే గత నెల గుత్తేదారులు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టటానికి శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టి పనులు ప్రారంభించినప్పటికీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డులో వేసిన గ్రావెల్ కంకర కొట్టుకుపోయి భారీ స్థాయిలో గోతులు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణానికి గ్రామస్తులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుత్తేదారులు మరియు ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బలపం రహదారి ప్రయాణం అంటే నరకం చూడాలి

- జిల్లా కలెక్టర్ వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదు
- ఎంపీపీ కోరాబు అనూష దేవి
- జడ్పిటిసి పోతురాజు బాలయ్య





**చింతపల్లి పెన్ పవర్ జులై 25:-** చింతపల్లి మండలం
బలపం పంచాయితీ రోడ్ల నరకమే నరకం ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగులువాహనాలు రాకపోకలకుఇబ్బందులు
కూటమిప్రభుత్వంగుర్తించాలి
కష్టాలో ఉన్నప్పుడు ఎంత దూరమైనా ఎంత కష్టమైన వారి దరికి చేరి వారి కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడమే ప్రజాప్రతినిధుల ప్రాధమిక సూత్రం.దీనికి నిదర్శనమే చింతపల్లి ఎంపిపి కోరాబు అనూష దేవి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య గత కొద్ది రోజులుగా బారీ వర్షాలతో ఏజెన్సీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఈ నేపథ్యంలో మండలానికి దగ్గరగా ఉన్న ప్రాంతాలే కాకుండా అతి మారుమూల ప్రాంతమైన బలపం పంచాయతీ లో చెరువూరు తడ్డపల్లి,గిల్లేలుబంద గ్రామాల్లో గురువారం ఇరువురు నేతలు మండలాధికారులతో కలసి పర్యటించారు.అటు బోరున వర్షం లో వాహనాలు కూడా వెళ్ళలేనీ రహదారులలో వాగులు వంకలు దాటుకొని ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొనేందుకు వెళ్ళారు,బారీ వర్షాల వలనరహదారులుఎక్కడక్కడే చిద్రమైనాయి.ఏయే పంటలు దెబ్బతిన్నాయన్న విషయాలు అధికారులతోపరిశీలించారు,ముఖ్యంగా బలపం వెళ్ళే ప్రధాన రహదారి లోతుగడ్డ బ్రిడ్జి నుండి మూలకొత్తూరు వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల రోడ్డు పూర్తిగాధ్వంసమైంది.ఈరహదారి పై బలపం కడుంసారి పంచాయతీ లలో అనేక గ్రామాల ప్రజలే కాకుండా సరిహద్దు రాష్ట్ర మైన ఒరిస్సా లోని గ్రామ వాసులు ప్రయాణిస్తుంటారు అలాంటి రహదారి శిథిలమైన అధికారులు పట్టించుకోరు ఈవిషయం కలెక్టర్ గారికి ఏన్నీ సార్లు విన్నవించినా పట్టించుకొనే దాఖలాలు లేవు పంచాయితి కేంద్ర ప్రధాన గ్రామాల పరిస్థితి ఇలా ఉంటే లోపల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో దీన్నిబట్టి అర్థమవుతుంది.కనీస మౌళిక సదుపాయాలు లేక అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటి కైనా గౌరవ కలెక్టర్ గారు స్పందించి కనీసం లోతుగెడ్డ బ్రిడ్జి నుండి మూల కొత్తూరు వరకు చింద్రమైన రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలనికోరుతున్నాం అలాగే దశలవారీగా లోపల గ్రామాలకు కూడా రహదారి సౌకర్యం కల్పించాలనికోరుతున్నాం
ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపిటిసి మత్యమ్మ ఎంపిడిఓ ఎపిఒ గబులంగి మోహన్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలలో 12 వ వార్డు ముందడుగు

ప్రశంసించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై25:** కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సర సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలలో ప్రతి ఇంటిని సందర్శించిన 12 వ వార్డు తూర్పు నియోజకవర్గం లో 50 శాతం పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచింది.సందర్భంగాఎమ్మెల్యే వెలగపూడి.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు సూచనలతొ వార్డు ఇంచార్జీ ఒమ్మి అప్పలరాజు.ఆధ్వర్యం లో నియోజకవర్గం లోనె 12 వ వార్డ్ అందరి కంటె ముందుగా ఉన్నదని ఒమ్మిఅప్పలరాజు ను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఆయనతోపాటు నిర్విరామంగా పనిచేసిన టిడిపి వార్డు నాయకులు రాపత్రీ గణపతి.రాగుల తిమొతి.ఏడువాక సన్యాసిరావు.గొపల్లి రామకృష్ణ.దనాల ఈశ్వర్రావు దువ్వి సంతోష.వానపల్లి గణేష్ ఒమ్మి మొహన్.గొవింద్.లను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహనకలిగి ఉండాలి

**జిల్లా సహకార అధికారి ఎం.వి.రామ కృష్ణ రాజు**




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 25:** సమాచార హక్కు చట్టంపై అవగాహనకలిగి ఉండాలని జిల్లా సహకార అధికారి ఎం.వి. రామ కృష్ణ రాజు అన్నారు.రాష్ట్ర సమాచార కమిషనర్, రాష్ట్ర సహకార సంఘముల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ అధికారులు, సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమాన్ని జులై 24, 25 తేదీల్లో నిర్వహించారు. జిల్లా సహకార అధికారి ఎం వి రామ కృష్ణ రాజు ఆధ్వర్యములో కార్యక్రమంలో, సమాచార హక్కు చట్టము 2005 పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ / సూపరింటెండెంట్స్, పి ఇందిర లావణ్య, పి సుబ్బారావు ఇతర సహకార సిబ్బంది మరియు పాడేరు డివిజన్ పిఎసిఎస్ సంఘ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ యాక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ఇంకా పిఐఓ, ఎపిఐఓ విధులు గురించి జిల్లా సహకార శాఖ అధికారి వారు వివరించారు.

# దుక్కెరి జ్ఞానేశ్వర్రావును పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షురాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 25:** పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి సీనియర్ నాయకుడు దుక్కెరి జ్ఞానేశ్వర్రావును జిల్లా బిజెపి అధ్యక్షురాలు మఠం శాంతా కుమారి పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ రామ్ నగర్ కాలనీకి చెందిన దుక్కెరి జ్ఞానేశ్వర్ రావ్ 1987వ సంవత్సరం నుండి బిజెపి పార్టీలో ఉన్నారు. ఈయన మండల,రాష్ట్ర,జిల్లా స్థాయిలలో పార్టీ పరంగా కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన కుమారుడు దుక్కెరి ప్రభాకర్ అరకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించడానికి వచ్చిన బిజెపి నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతాకుమారి ఆకాంక్షించారు.

# దామనాపల్లిలో శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్న ఎంపీడీవో







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కేంద్రంలో గురువారం ఉదయం నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పాల్గొని పర్యవేక్షించారు.ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం,డ్రైనేజీ క్లీనింగ్,చేతి బోరు నీరు టెస్టింగ్ మరియు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువులు నీరు తాగే తొట్టెలను పరిశీలించారు.అనంతరం సచివాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సచివాలయం ఉద్యోగులతో సమావేశం అయ్యారు. నేటి నుండి పి4 బంగారు కుటుంబాల సర్వే ప్రారంభించాలని,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ఉద్యోగులు సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ బేరా సింహాచలం, విలేజ్ సర్వేయర్ గబులంగి బుజ్జిబాబు,ఇంజినీరింగ్ అసిస్టెంట్ పసుపులేటి లక్ష్మి విమల, మహిళా పోలీసు వంగల రమణమ్మ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసూరు ఉషా రాణి,ఎఎన్ఎం పి. పోలమ్మ,వీఆర్వో కె. వివేకానంద దొర తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిది





- **జిల్లా న్యాయం సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసినాయుడు**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 25:**గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని జిల్లా న్యాయం సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసి నాయుడు తెలిపారు.శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గిరిజన ప్రాంత పారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, గిరిజన యువత ఇతర స్టేట్ హెూల్డర్స్ కు న్యాయ సేవల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.ఎస్.సన్యాసి నాయుడు అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, దామోదర సంజీవయ్య న్యాయ కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ తో కలసి జ్యోతి ప్రజ్వలన గావించారు. చిన్నారుల భక్తి గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత మనందరిదన్నారు.గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ఒక ప్రత్యేకత ఉందని తెలిపారు. ఈరోజు పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంస్కృతికి ప్రాధాన్యత ఉందన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు భద్రత కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.సమన్వయంతో ముందుకు సాగితే సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. న్యాయ సేవలపై శిక్షణ పొందిన వారు మరింత మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇటువంటి శిక్షణా తరగతుల ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ పాడేరు ప్రాంతంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గిరిజనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో జ్యూడిషియల్ సిస్టమ్ ఉందన్నారు. అందరిలో అవగాహన కల్పించడానికే ఈ శిక్షణ అని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయంతో డిఎల్ఎసి ద్వారా న్యాయం పొందవచ్చని సూచించారు. గిరిజన సంస్కృతి చాలా భిన్నమైందని, దానికి రక్షణ కల్పించే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి చాలా కీలకమని, సంఘంలో ఉండే ప్రతీ పౌరుడితో సామరస్యంగా స్నేహభావంతో ఉండాలన్నారు. న్యాయం పొందాలంటే కూర్చొని చర్చించుకుంటే సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేశారు.దామోదర సంజీవయ్య న్యాయ కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రక్షణ కల్పించడానికి ఈ శిక్షణా చాలా ఉపయోగపడుతుందని అన్నారు. గిరిజన ప్రజల హక్కుల రక్షణ అవసరమని అన్నారు. సమాజానికి, వ్యక్తికీ ప్రాంతాలను బట్టి భాష ఉంటుందని, అటవీ హక్కులను కాపాడుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో గల గిరిజనులు తమ హక్కులను కాపాడుకునే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ రాజ్యాంగంలో ప్రతీ భారతీయునికి కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిని ఎలా పొందాలో వివరించారు. శిక్షణ పొందుతున్న వారు పలువురుకి అవగాహన కల్పించడానికి ఒక వారధిలా పనిచేయాలన్నారు.పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం మంచి శుభపరిణామం అన్నారు. శిక్షణా కార్యక్రమంలో అన్ని అంశాలు ప్రతిఒక్కరు తెలుసుకొని తెలియని వారికి తెలియజేయాలన్నారు.మాస్టర్ ట్రైని ఆర్. శ్రీనివాస రావు దామోదర సంజీవయ్య లా కళాశాల వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్ శిక్షణ అందించి తదుపరి వారి సందేహాలు నివృత్తి చేసారు.ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విశ్వేశ్వరనాయుడు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ భాయ్, జిల్లా లేబర్ ఆఫీసర్ సుజాత, జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, డ్వామా పిడి డా. విద్యాసాగర్, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు కె.కవిత, అంగన్వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్, పారా లీగల్ వాలంటీర్లు, పానేల్ అడ్వకేట్స్, గిరిజన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ రాజరాజేశ్వరి చతుర్థి వార్షికోత్సవం.



అమ్మవారిని దర్శించుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల.





**పరవాడ: (పెన్ పవర్)జులై 25:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లోని రామ్కీ కమర్షియల్ హబ్ వద్ద ఉన్న శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యం, శ్రీ చక్ర సహిత రాజరాజేశ్వరి అమ్మవారి చతుర్థి వార్షికోత్సవం విశాఖ ఫార్మాసిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు విశాఖ ఫార్మాసిటీ ఎండి డా "లాల్ కృష్ణ, రామ్ కి ఫౌడేషన్ చైర్మన్ రామి రెడ్డి, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ రావు బక్షి ఇతర ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ నిర్వాహకులు డప్పు వాయిద్యాలతో ను, వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేసి సాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం రామ్కీ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మొబైల్ అంబులెన్స్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. రామ్ కి ఫౌడేషన్ నిధులతో సమకూర్చిన వంట వస్తు సామాగ్రిని ఎమ్మెల్యే అంగన్వాడీలకు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా "శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షులు పైలా జగన్నాథ రావు, జనసేన పార్టీ పరవాడ ఇన్చార్జి పంచకర్ల ప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొద్దపు శ్రీను కాసులు, మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు సర్వసిద్ధి సన్యాసిరాజు, కరణం నర్సింగరావు, మడక రమణ, దుళ్ళ రాము నాయుడు, చలపతి రెడ్డి రామారావు, సాలాపు మోహన్,కోమటి సూరిబాబు, విశాఖ ఫార్మాసిటీ ఉద్యోగులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెదవలస సచివాలయం సిబ్బందికి ఘన సన్మానం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ సచివాలయంలో ఇటీవల బదిలీ అయిన సిబ్బందికి సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్ ఆధ్వర్యంలో పంచాయితీ యొక్క వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. వారు చేసిన సేవలు ప్రజల మదిలో నిలిచిపోయేలా ఉండటంతో, పంచాయతీ తరఫున వారికి దుస్సాలు కప్పి సత్కారం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ పి. కృష్ణవంశీ మాట్లాడుతూ, "మీరు అందించిన సేవలు మాకు మరపురాని జ్ఞాపకాలు. మీరు వెళ్లిన సచివాలయాల్లో కూడా అద్భుత సేవలతో ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాం. దేవుడు మీకు ఆయురారోగ్యాలు కలగజేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం," అని తెలిపారు. అలాగే సచివాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సచివాలయం సిబ్బందికి కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, పీసా కమిటీ సభ్యులు, పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు త్రిమూర్తులు, పంచాయతీ సెక్రటరీ బాలకృష్ణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగింది.

# హుకుంపేట. విజయవంతంగా పి ఫోర్ గ్రామసభ



హుకుంపేట పెన్ పవర్ జూలై 25 హుకుంపేట మండలం హుకుంపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ అధ్యక్షతన పి 4 గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ పి 4 గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశం నిరుపేదలైన ప్రజలకి ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా గ్యాస్ కనెక్షన్లు వంటివి చేయించి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అరుహులు ఐన వారికి అందేలా చేయడమే ఈ పి4 గ్రామసభ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె అన్నారు వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఆశ కార్యకర్త, సి హెచ్ డబ్ల్యు. ప్రతి గడప గడపకు వెళ్లి ప్రజలు ఆరోగ్యం గురించి కచ్చితంగా తెలుసుకోవాల్సింది గా ఆమె వారికి సూచనలు తెలిపారు. అలాగే ప్రతి ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించమని ఆమె ఈ సందర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సువర్ణ, సెక్రెటరీ సత్యనారాయణ, ఎంపీటీసీ రమా, వి ఆర్ ఒ రత్నకుమారి వైస్ సర్పంచ్ గోవింద్, వార్డ్ మెంబర్స్ నాగబాబు,లక్ష్మణ్,అన్నపూర్ణ, పీసా కమిటీ సభ్యులు గణేష్, వెంకట్,రామకృష్ణ, వి ఆర్ పి రామయ్య,అంగన్వాడి కార్యకర్తలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది, నాయకులు అనిల్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్లు మెట్టలో ద్విచక్ర వాహన ప్రమాదం- ఇద్దరు మృతి







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో గురువారం ఉదయం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇద్దరికీ యువకులు మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తూ ఉండగా ముల్లు మెట్ట జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరగటంతో చింతపల్లి మండలం రాసపనుకు గ్రామానికి చెందిన కిల్లో వీర్రాజు(21) సంఘటన స్థలంలోనే మృతి చెందారు. గాయాలు పాలైన మరో ఇద్దరిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ మురగడపల్లి గ్రామానికి చెందిన పాంగి నితిన్(20) మృతి చెందారు. మెరుగైన చికిత్స కోసం గాయాల పాలైన మరో క్షతగాత్రుడు మహేష్ ను విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ వార్-2 ట్రైలర్ సూపర్ హిట్

నాయకులు చింతకాయల రాంబాబు





**పాయకరావుపేట పెన్ పవర్ జులై 26:**బాలీవుడ్ లో జూనియర్ ఎన్టీఆర్ మరియు రుతిక్ రోషన్ అయన్ ముఖర్జీ దర్శకత్వంలో నిర్మాతగా ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మించిన వార్-2 చిత్రం ఆగస్టు 14వ తేదీన విడుదలకు సిద్ధంగా ఉంది ఈ సందర్భంగా 2.30 సెకండ్లు పాయకరావుపేటలో నందమూరి కల్చర్ యూత్ గౌరవ అధ్యక్షులు చింతకాయల రాంబాబు మరియు ప్రేక్షకుల ఆధ్వర్యంలో ట్రైలర్ విడుదల చేశారు. ఈ మేరకు ట్రైలర్ చూసిన నందమూరి అభిమానులు జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఆనందముగ్ధులయ్యారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ట్రైలర్ రిలీజ్ చేసినా చిత్ర మందిర్ థియేటర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అలాగే మొట్టమొదటిసారిగా బాలీవుడ్ లో రికార్డులు వార్-2 ద్వారా బద్దలు కొడుతుందని, నందమూరి వంశ బిడ్డగా తాతకు తగ్గ మనవడుగా తండ్రికి, బాబాయికి తగ్గ కొడుకుగా జూనియర్ ఎన్టీఆర్ నటనతో అభిమానులను,ప్రేక్షకులను మరింత ఆనందింప చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి కల్చర్ అధ్యక్షులు విశ్వనాధుని శ్రీను ఆర్గనైజర్ బత్తిని గోవిందు గదులచ్చిబాబు దొంగల శ్రీను శ్రీరంగ వరహాలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నరీతిలో ఆదివాసీల నిరసన.

3 కిలోమీటర్ల గుర్రాల యాత్ర. హామీలుగానే మిగిలిన డిప్యూటీ సీఎం హామీలు.



**అనంతగిరి జూలై 29 పెన్ పవర్.**రోడ్డు పనులు మొదలు పెట్టాలని కోరుతూ ఆదివాసీ గిరిజనులు శుక్రవారం నాడు గుర్రాలతో 3 కిలోమీటర్లు పాదయాత్రను వినూత్నంగా నిర్వహించారు,అనంతగిరి మండలం పినకోట,పెదకోట జీనబాడు పంచాయతీ పరిధిలో11 గ్రామాల పివిటీజి కొందు తెగ చెందిన 2500 మంది గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు.12 డిసెంబర్ 24న బలగరువు నుండి వాజంగి
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయాన కిలోమీటర్లు నడిచి వెళ్లారు.గుమ్మంతి నుండి రాజకీలంటూ రెడ్డిపాడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.బల్లగరువు నుండి వాజంగి, పీచు మామిడి,గుమ్మంతి, కోటల గరువు మీదుగా దాయార్తి వయా మద్రేబు నుండి తునిసీబు గ్రామాలకు జనవరి 25వ తేదీన 12 కిలోమీటర్లకు రూ.11 కోట్ల 64 లక్షల రూపాయలు బిటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బల్లగరువు నుండి వాజింగ్ వరకు పవన్ కళ్యాణ్ నడిచి వచ్చి రోడ్లకు శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ 7 నెలలు గడుస్తున్న రోడ్డు పనులు మాత్రం ప్రారంభించలేదు, 11 గ్రామాల పివిటీజి రేషన్ డిపోకు వెళ్లాలంటే 24 కిలోమీటర్ నుండి 44 కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లవలసిన దుస్థితి. 8 ఎంపీపీ పాఠశాలలు,8 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. వీరికి పోషక అహారం తీసుకుని వెళ్లాలన్న గుర్రాల మీద తీసుకెళ్లి పరిస్థితి నెలకొంది.. గత నెల బాబు కూడా కేజీహెచ్ లో చనిపోగా భుజం మీద వేసుకొని మద్రేవు. రాష్ట్ర ప్రభుత్వం డోలీల వ్యధ లేకుండా రోడ్ల నిర్మాణం చేస్తామని కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో మేము అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు, రహదారి నిర్మాణం ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తవుతుందో కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.వినూత్నరీతిలో ఆదివాసీల నిరసన.

## ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా రైతులకు మేలు





- ఏకలవ్య మహిళ రైతు ఉత్పత్తిదారుల సంస్థ పాలకవర్గ సమావేశం ఏర్పాటు.
- సబ్సిడీతో పనిముట్లు ఏకలవ్య ఫౌండేషన్ అందిస్తుంది.
- ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా రైతులు ఆర్గానిక్ పంటలు పండించడానికి కృషి చేస్తుంది.
- ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్, జిల్లా ఇంచార్జ్ ఉమా వెంకటేష్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25.**ఏకలవ్య ఫౌండేషన్ రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్ అన్నారు. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏకలవ్య మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ పాలకవర్గ సమావేశం జరిగాయి. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏకలవ్య ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ..మహిళా రైతు ఉత్పతి దారుల సంస్థ అనేది రైతులకు సబ్సిడీతో పనిముట్లు సంస్థ ద్వారా అందిస్తుందని, సేంద్రీయ వ్యవసాయని ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు దళారీ వ్యవస్థని నమ్మి మోసపోకూడదని, పండించిన ప్రతి పంటకు వాల్యూ ఎడిషన్ చేసి మార్కెట్ చేయటం వలన రైతులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సంస్థకు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికీ షేర్ సర్టిఫికెట్ అందచేయటం జరుగుతుందనన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ యొక్క కార్యక్రమాలు రైతుల జీవితాలను మెరుగుపరచడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ ఉమా వెంకటేష్, ఏకలవ్య మహిళ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈఓ సీసా రత్న కుమారి, చైర్మన్ ఎం దేవమణి, వైస్ చైర్మన్ సావిత్రి, అకౌంటెంట్ నాగరాజు, జగన్నాదంపడాల్, జగదంబ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.

పంచాయితీ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ఎన్నికల సమావేశంలో ఉపాధ్యక్షుడు రేగం చాణక్య.

**అనంతగిరి జూలై 29 పెన్ పవర్.**అనంతగిరి మండలంలో జరిగిన వైసీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ఏకగ్రీవ ఎన్నికలు వైసీపీ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చాణక్య మాట్లాడుతూపైనంపాడు,వెంగడ,వాలసి గ్రామ పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులుగా బొడ్డా జన్ని రాంబాబు,పుట్ట బోయిన శ్రీరామ్,పాటి రవి కుమార్ పాటు ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైసీపీ పార్టీ గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులుగా,ప్రధాన కార్యదర్శులుగా కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,నూతనంగా ఎన్నికైన సభ్యులను దిశ నిర్దేశం చేశారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శెట్టి నీలవేణి అనంతగిరి మండల అనంతగిరి ప్రజా పరిషత్ అధ్యక్షురాడు,వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇంచార్జ్ విజయ్ అప్పారావు అనంతగిరి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు దూరు గంగన్న దొర.లంగుపర్తి సర్పంచ్ జన్ని సన్యాసిరావు,పెద్ద బిడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ సాలె పెంటమ్మ గుమ్మ సర్పంచ్ కురడబోయిన రాములమ్మ వాలసి సర్పంచ్ సెంబి సన్యాసి రావు,పెద్ద బిడ్డ ఎంపీటీసీ జయశ్రీ మాజీ ఎంపిటిసి జన్నీ చంద్రయ్య గుజ్జలి మధుసూదన్ చందు పట్నాయక్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డుడుమ బస్సు పునరుద్ధరణ చేయాలని నిరసన

- డుడుమ బస్సులేక ఆ ప్రాంత ప్రజలు పడుతున్న బాధలు వర్ణానతీతం.
- యధావిధిగా డుడుమ బస్సు నడించాలని డిమాండ్.
- గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, నాయకులు గాసిరం దొర, నర్సింగరావు పడాల్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25.**మండలంలో డుడుమ బస్సును పూర్తిస్థాయిలో పునరుద్ధరణ చేయాలని, బస్సులులేక గిరిజనులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని గిరిజన మండల అద్యక్షుడు ఎంఎం శ్రీను, గిరిజన సంఘం నాయకులు సొలగం గాసిరం దొర, మఠం నరసింగరావు పడాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ ప్రాంత ప్రజలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం డుడుమ కెళ్ళే బస్సు తొలగించడంతో ఆయా మారుమూల గ్రామాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటుగా వెళ్లే వాహనాలులేక ప్రజల ఇక్కట్లు వర్ణనతీతమన్నారు. గడచిన రెండు నెలల నుండి ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో నడుస్తున్న ఏకైక డుడుమ బస్సు పూర్తి స్థాయిలో నడపకపోవడం వల్ల నిత్యం ఆ ప్రాంతంలో పనిచేసే ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, సరిహద్దు ప్రాంత గిరిజనులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని అన్నారు. కూరగాయల ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా ఉన్న దోడిపుట్టు నుండి జిల్లా వ్యాప్తంగా కూరగాయల సరఫరా డుడుమ బస్సు మీద జరుగుతుండేవని, బస్సు సౌకర్యం లేకపోవడంతో కూరగాయలు పండించే రైతులు సైతం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లాలో ఉన్న కూటమి నాయకులతోపాటు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీ చైర్ పర్సన్ అందరు స్పందించి బస్సు పునరుద్ధరణ చేసి యధావిధిగా నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే గిరిజనులందరిని సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొములు, గోపాల్, డోమ్రు, డోమ్బుతో పాటు ఆ ప్రాంతాల కూరగాయలు రైతులు పాల్గొన్నారు.

## 87వ వార్డు లో నూతనంగా బదిలీ అయి విధులు నిర్వహిస్తున్న వారితో అవగాహన సదస్సు



**గాజువాక పెన్ పవర్ జూలై 25:**జివియంసి 87వ వార్డు పరిధి వడ్లపూడి సచివాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ ఆధ్వర్యంలో నూతనంగా బదిలీ అయి వార్డులో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సిబ్బంది మరియు కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా వార్డు లో ఉన్న సచివాలయం సిబ్బంది వారు కార్యకర్తలకు పరిచయం చేసుకుంటూ ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ప్రజలు వారి అవసరాలు నిమిత్తం సచివాలయం సిబ్బందిని సంప్రదించినప్పుడు సానుకూలంగా స్పందించి వారి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు విజయరామరాజు, బిజెపి జిల్లా సెక్రెటరీ లక్కరాజు సోమరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజ్, జనసేన సెక్రెటరీ భాస్కర్ రాజు, కె. నర్సింగరావు, ఇందిరా ప్రియదర్శిని,పోతల కృష్ణ, కణితి ఈశ్వరరావు, జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, కిరణ్, సుందర్ సునీల్, వై నాగేశ్వరరావు, రంజిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రాజు, హాస్పిటల్స్ సూపర్ ఇండెంట్ దొరబాబు, గోపి, సచివాలయం సిబ్బంది, సానిటరీ సిబ్బంది, ఆర్పీలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డుల్లో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని కోరిన : కెజిఅర్



**గాజువాక పెన్ పవర్, జూలై 25:**వార్డులో 2024 నుండి మంజూరైన ఉన్న పనులను పూర్తి చేయించండి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్ కి 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి వినతి పత్రం అందజేశారు

గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 69 వ వార్డులో గత సంవత్సరం 2024 మరియు 2025 కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు కానీ ఎక్కడి గొంగళి అక్కడే వేసినట్టు పనులు మాత్రం ముందుకి కదల్లేదని, వార్డులో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలు సామాజిక భవనాలు అంగన్వాడి కేంద్రం పునరుద్ధరణ జరగలేదని దయచేసి జీవీఎంసీ కమిషనర్ ఈ పనులన్నీ త్వరగా చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి వినతిపత్రం ద్వారా కోరారు
.

# భారీ వర్షాలకు కొట్టుకుపోయిన చిన్న గంగవరం వంతెన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ పంచాయతీ పరిధిలో చిన్న గంగవరం గ్రామానికి వెళ్లే దారిలో నిర్మించిన వంతెన గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత సంవత్సరం ఏర్పడిన భారీ తుఫానుకు ఈ గ్రామానికి వెళ్లే వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందని, అనంతరం తాత్కాలికంగా కల్వర్టును ఏర్పాటు చేశారని అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కల్వర్టు కొట్టుకుపోయిందని తెలిపారు. దీంతో ప్రజలు గ్రామానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వాగు దాటి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని కావున అధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 08 వినతులు.

- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు.



**విశాఖ దక్షిణం పెన్ పవర్, జూలై-25. :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 08 వినతులు వచ్చాయ ని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలో ఆయన చాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న %ూ+=ూ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నం దున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేదుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 05, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్క రించాలన్నారు.

# దళితులను విడగొట్టేందుకే ఎస్సీ వర్గీకరణ

- మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షుడు ఆర్.ఎస్ రత్నాకర్



**పాయకరావుపేట, పెన్ పవర్ జులై 26 :** దళితులు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం వారి చేయి దాటిపోతుందని ముందు ఆలోచనతో అన్నదమ్ముల లాంటి దళితులను విడగొట్టేందుకే షెడ్యూల్ కులాల వర్గీకరణను తెరపైకి తీసుకు వచ్చారని మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షులు ఆర్ఎస్ రత్నాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులను అభివృద్ధి చేయాలనుకుంటే 15% ఉన్న రిజర్వేషన్లను ఇంకో పది శాతం పెంచి అభివృద్ధి చేయవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి సరైన కులగణన లేకుండా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్ర పని కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపి మాలలను అణగదొక్కేందుకే ఎస్సీ కులాల వర్గీకరణ చేశారని తెలిపారు. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో మాలలు చైతన్యవంతులుగా ఉన్న భారతదేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో మాదిగలే ఆధిపత్యం వహించారని వారిలో నాయకులు కాన్షిరాం, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, మాయావతి, వారు పేర్లను ప్రస్తావించారు దేశం మొత్తం మీద 1108 ఎస్సీ కులాలు ఉన్నాయని వారిలో ఎక్కువగా మాదిగలే అభివృద్ధి పదంలో ఉన్నారని మాలలను సమాజానికి దోషులుగా చేసి చూపిస్తే రాబోయే రోజుల్లో మా మాలల సత్తా చూపిస్తామని అన్నారు. అదేవిధంగా వర్గీకరణ రద్దు చేయాలని నినాదాలు చేస్తూ, దళితుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రు కళ్యాణ్ కొప్పుల ప్రేమ్ బాబు, , కాపారపు నిర్మల్ కుమార్, రవితేజ, నెల్లి సూరిబాబు, , సోళ్ల నాగరాజు, సలాది బాబులు తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో సంతృప్తికరమైన ఫలితాలు సాధిస్తున్నాను

- ఓ బలమైన సంఘటన నా జీవితాన్ని మార్చింది.
- డాక్టర్ గా ఉన్న నన్ను పోలీస్ అధికారిని చేసింది.
- ఫ్రెండ్లీ పోలీసింగ్ నా సక్సెస్ ఫార్ములా
- ఐపీఎస్ అంటే నా దృష్టిలో ఇండియన్ పబ్లిక్ సర్వీస్
- విశాఖ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎంతో మంచివారు
- క్రైమ్ రిపోర్టర్స్ తో ముఖాముఖి కార్యక్రమంలో
- శంఖబ్రత బాగ్చి ఆసక్తికర వ్యాఖ్యలు




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 25 :** నా జీవితంలో ఓ సంఘటన డాక్టర్ గా ఉన్న నన్ను పోలీసు అధికారిగా మార్చేసింది. 1990 దశకంలో పశ్చిమ బెంగాల్లో ఓ పోలీస్ స్టేషన్ వద్ద ఓ సామాన్య కుటుంబం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్ని కళ్ళారా చూసిన నేను తీవ్రంగా చెల్లించి పోయాను. ఆ పేద కుటుంబం తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటే వినే పోలీసే లేకుండా పోయాడు. ఆ సంఘటన నా మదిలో బలంగా నాటుకుపోయింది. అప్పుడే నేను పోలీసు అధికారిగా మారాలని గట్టి నిర్ణయం తీసుకున్నాను. ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) ని పబ్లిక్ సర్వీస్ గా మార్చాలని నిర్ణయించుకున్నాను. ఆ బలమైన కోరికే నన్ను పోలీసు అధికారిగా మార్చింది అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపితో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను మీడియాతో పంచుకున్నారు. రెండున్నర దశాబ్దాల క్రితం పోలీసులంటే ఎంతో క్రూరమైన వ్యక్తులని జనంలో ఒక అభిప్రాయం ఉండేదని, ఆ అభిప్రాయం కాస్త క్రమేపీ మారుతూ వస్తోందన్నారు. పెండ్లి పోలీసింగ్ ద్వారా ఎన్నో సత్ఫలితాలు సాధించవచ్చని తన కెరియర్లో ఎన్నోసార్లు నిరూపితమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. అందుకే ఏ జిల్లాలో, ఏ క్యాడర్లో పనిచేసినా పౌర సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. దీంట్లో భాగంగానే తన ఫోన్ నంబర్ ను ప్రజలకు తెలియజేస్తూ ఏ సమయంలో ఏ కష్టం వచ్చినా నేరుగా ఫోన్ ద్వారా గాని, వాట్సాప్ మెసేజ్ రూపంలో గానీ తెలియజేయమని కోరుతున్నానని చెప్పారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా గడిచిన ఏడాది కాలంలో నా ఈ ప్రయత్నం ఎంతోమందికి చేరువైందని, పోలీసు శాఖ పట్ల విశ్వసనీయతను పెంచిందని సిపి వెల్లడించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, సైబర్ నేరాల నియంత్రణకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో నైట్ లైఫ్ కల్చర్ పెరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని పర్యాటకంగా విస్తరిస్తున్న నగరంలో నైట్ పోలీసింగ్ కూడా పటిష్టంగా చేపడుతు న్నామని సిపి చెప్పారు. ఫ్యాక్షనిస్టులను సమర్థవంతంగా ఎదుర్కొన్నాను. కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్నప్పుడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొ న్నట్లు సిపి చెప్పారు. రాజకీయపరంగా తీవ్రమైన ఒత్తిడిలను, ఫ్యాక్షనిస్టుల నుంచి ఎన్నో ఇబ్బందులను చవిచూసినట్లు తెలిపారు. జమ్మలమడుగులో ఫ్యాక్షనిస్టుల భరతం పట్టేం దుకు చాలా కఠినంగా పనిచేశానని, ఎలాంటి ఒత్తిళ్లకు తావు లేకుండా విధులు నిర్వర్తిం చానని చెప్పారు.కాగా నగర పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు అంతా కూడా మంచి సహకారాన్ని, మద్దతును అందించడం వల్ల సత్ఫలితాలు సాధించగలుగుతున్నట్లు చెప్పారు.విశాఖను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు నాలుగు టార్గెట్ల విశాఖ నగరాన్ని ప్రశాంతంగా ఉంచేం దుకు చేపట్టాల్సిన చర్యలన్నీ తీసుకుంటున్నా నని ఆయన అన్నారు. అలాగే పలు నేరాలపై జైలుకు వెళ్లి తిరిగి బెయిల్ పై బయటకు వచ్చిన వారి కదలికలపై ప్రత్యేక కన్ను వేసి వారిలో నేర ప్రవృత్తిని తగ్గించేందుకు లేదా పూర్తిగా మార్చేం దుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు నగరంలో గల బిచ్చగా ళ్లను, ట్రాన్స్ జెండర్ల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చి, వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు కృషి చేస్తానని చెప్పారు.అలాగే ఎక్కడా నిరాశ్రయులు లేకుండా ఆశ్రయాలు కల్పించడం ద్వారా మెరుగైన సమాజానికి బాటలు వేయాలని పనిచేస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ గా నేను ఉన్నంతకాలం లో ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రతిక్షణం పనిచేస్తాన న్నారు. విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్ అసోసియే షన్ అధ్యక్ష, కార్యదర్శులు దాడి రవికుమార్, సతీష్ బాబుల సారధ్యంలో జరిగిన ఈ ముఖా ముఖి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేషగిరి, నల్లా రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానోజీ, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు నరేష్,శివరామకృష్ణ, కోశాధికారి పొట్నూరు వాసు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు మరియు పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# రూ.77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





- అర్హులకు ఇళ్ల పట్టాలు, పెన్షన్లు అందిస్తాం
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, జులై 25 :** అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ 4 వ వార్డు జేవీ అగ్రహారంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్లు లేని పేదలు స్థానికంగా ఎక్కువ ఉన్నామని, ఇళ్ల పట్టాల కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తు న్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. అందించి న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. 4 వ వార్డులో రూ. 77.55 లక్షలతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు.. కె.నగరంపాలెం, నరసింహనగర్ లలోని కళ్యాణ మండపాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, పార్టీ నాయకులు పాసి త్రినాధ రావు, గరికిన కింగ్, చీపిల్లి శ్రీనివాసరావు, పాసి నరసింగరావు, శీరపు రమణ, రాము, డీఏఎన్ రాజు, గాడు అప్పలనాయుడు, గంటా నూక రాజు, గొలగాని నరేంద్ర, రాజేంద్రప్రసాద్, అనీల్ ప్రసాద్, సంజీవ్, వెంకటేష్ తదితరులు పాల్గొ న్నారు.

# చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారము ప్రత్యేక కుంకుమ పూజలు!



**ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం వితరణ!**

**బిమిలి, పెన్ పవర్, జులై 25 :** మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం వర్ష ఋతువు శ్రావణ మాసం ప్రారంభం మొదటి శుక్రవారం శుద్ధ పాడ్యమి సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు తదితరులు నిర్వహించి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో భక్తులు స్వహస్తాలతో చేసుకొనే విధంగా ప్రత్యేక కుంకుమ పూజలు ఆలయ అర్చకులు జరిపించారు, సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు,
ఈ సందర్భంగా మధురవాడ చంద్రంపాలెం వా స్తవ్యులు పిళ్లా వెంకట రమణ, ఆమ్మాజీ దంప తులు కుమారులు రాము, హరిత దంపతులు ఉదయం ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదం,
సాయంత్రం డాక్టర్ విద్యా సాగర్ దంపతులు ఏర్పాటు చేసిన తీపి బూంది ప్రసాదం అమ్మవా రికి నైవేద్యంగా నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు,ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా ఈరోజు శు క్రవారం చంద్రంపాలెం వాస్తవ్యులు మానం వెంకటరావు, శారదా దంపతులు మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆలయంలో (300) మూడు వందల మంది భక్తులకు, పేదలకు అన్న ప్రసాద (అన్నసంతర్ప ణ) నిర్వహించారు,



ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరి నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతిన శివ, కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమ ణ, పోతిన పైడిరాజు, పిళ్లా రాజు, మరుపిల్లి ఆనంద్, పిళ్లా సన్యాసిరావు, పిళ్లా శ్రీను,
ముఖ్య సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా పోతరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పిళ్లా సూరి పాత్రుడు, పొట్నూరి వాసు, యస్. వెంకటరావు, శ్రీను, రాజగిరి శ్రీను, వై.యన్.రావు, పోతిన రాంబాబు, ఆలయ సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మ్యాథ్స్ లెక్చరర్ లేకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

- తక్షణమే మ్యాథ్స్ లెక్చరర్ ను నియమించాలి డిమాండ్
- బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో గత మూడేళ్లుగా మ్యాథ్స్ సబ్జెక్టుకు లెక్చరర్ లేకపోవడం వల్ల ఎంపీసీ గ్రూపులో చదువుతున్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, లెక్చరర్ లేని కారణంగా గ్రూప్ మార్చుకునే అవకాశం కూడా వారికి లేదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాత్రం "లెక్చరర్ వస్తారు" అంటూ సమయం గడుపుతూ, విద్యార్థులను అసమాధానంలో ఉంచుతున్నారని అన్నారు.ఈ విషయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గమనించకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే మ్యాథ్స్ లెక్చరర్ను నియమించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు.

# ఫ్రైడే-డ్రైడే దోమల లార్వా పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 25. :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు జబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% పరిదిలో నేవల్ క్యాంటీన్ ఏరియాను సందర్శిం చి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి, ఓపి, ఐపి, సేవలు, ఈ హెచ్ ఆర్ మరియు డయాగ్నొస్టిక్ సేవలు, మందులు, ఆర్ బి ఎస్ కె/ఆర్ కే ఎస్ కే మొదలగు వాటి గురించి మెడికల్ అధికారులకు మరియు సిబ్బంది అందరికి కాంప్రహెన్సివ్ స్క్రీనింగ్ మరియు రిఫరల్ సేవలు గురించి పూర్తిగా విశదీకరించారు.అభ ఐడి మ్యాపింగ్ శతశాతం సాదించాలని వైద్యాదికారులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు.తదుపరి ఫ్రైడే-డ్రైడే జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి అక్కడ గల వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలందరికీ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, మరియు దోమల లార్వా పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియచేసారు.
ఈ సందర్శనలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం




ఎఛీవర్స్ డే లో ఉద్యోగ పత్రాలు అందుకున్న విద్యార్థులు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 25** :దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రికార్డు స్థాయిలో 1507 మందికి పైగా విద్యార్థు లు ఉద్యోగాలు సాధించడంతో పాటు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలలో సహితం ఉన్నత విద్యాభ్యాసానికి ప్రవేశాలు సాధించడంతో ఎఛీవర్స్ డే పేరిట శుక్రవారం తేది జులై 25 2025 న విజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 300కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించారు. ఇంజనీరింగ్‌లో అత్యధిక వార్షిక వేతనం రూ. 34 లక్షలు కాగా ఎంబిఎ లో రూ. 11 లక్షల వార్షిక వేతనాన్ని, సైన్స్‌లో రూ.7.3 లక్షల వార్షిక వేతనాన్ని, ఫార్మశీ లో రూ.4.లక్షల వార్షిక వేతనాన్ని, హ్యూమానిటీస్‌లో రూ. 3.6 లక్షల వార్షిక వేతనాన్ని గీతం విద్యార్థులు అందుకున్నారు. ప్రముఖ ఐటి సంస్థ ఎటి అండ్ ఎన్‌టి మానవ వనరుల విభాగం డైరక్టర్ ప్రగతికుమార్ అచంటా ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ గీతం సాధిస్తున్న విజయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్న ఉన్నత విద్యాలయంగా గీతం ప్రగతి స్ఫూర్తిదాయకమన్నారు. కృత్రిమ మేధ వంటివి యువతకు కొత్త సవాళ్ళును అవకాశాలను సృష్టిస్తున్నాయని వాటిని అవకాశాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. యువతరం నైపుణ్యాలతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, సమస్యలు ఎదుర్కొనే ధైర్యాన్ని కలిగి ఉండా లని సూచించారు.విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా విద్యార్థుల ను అభినందంచారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని ఆయన పేర్కొన్నారు. గీతం విద్యార్థులకు కురసెరా ఆన్‌లైన్ కోర్సుల ను అధనంగా అభ్యసించే వీలు కల్పించామని తద్వారా ఉద్యోగ అవకాశాలు మరింతగా మెరుగుపడ్డాయన్నారు. వివిధ పరిశ్రమల అవ సరాలకు తగిన విధంగా కోర్సులను రూపొంది స్తున్నామని తెలిపారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంత ర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరు లుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. గీతం విద్యార్థులలో స్టార్టప్‌ల ఏర్పాటు దిశగా ప్రోత్సహించడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కె.వి.ఉమాదేవి మాట్లాడుతూ గీతం విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ ఇంజనీర్, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ప్రొడక్ట్ డవలప్‌మెంట్ ఇంజనీర్, సైంటిస్ట్ వంటి ఉద్యోగాలతో పాటు బిజినెస్ డవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, టాక్స్ అసోసియేట్, మేనేజ్‌మెంట్ ట్రైనీ వంటి ఉద్యోగాలు లభించాయని సైన్స్ మరియు ఫార్మశీ విద్యార్థులు ప్రముఖ సంస్థ లలో రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ విభాగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. విశాఖ కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయా జల, గీతం వివిధ విభాగాల డీన్‌లు, విభాగ అధిపతులు, తదితరులు పాల్గొని విద్యార్థు లను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం కృషికి ధన్యవా దాలు తెలిపారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్





**సింహాచలం, పెన్ పవర్, జూలై 25** : శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ శ్రీ స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ఆలయ మర్యాదలతో చైర్మన్ గోపాల్ కి ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలోని ప్రసిద్ధ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు నాదస్వర మేళం, వేద మంత్రోచ్ఛారణ మధ్య స్వామివారి ఆశీర్వచనము అందించారు. శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ చింతల పోలమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం.కొమరాడ జులై 25. పెన్ పవర్.**

కొమరాడ మండలం,తుంబలి వలస గ్రామంలో శుక్రవారం నాడు శ్రీ చింతల పోలమ్మ ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు.ప్రభుత్వం నుండి ఆలయ నిర్మాణానికి ఎనిమిది లక్షలు నిధులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు,మండల నాయకులు కార్యకర్తలు,తుంబలి వలస గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## డ్రోన్స్ వినియోగంతో ఆరుగురిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 25 :** విజయనగరం జిల్లా విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని కామాక్షినగర్, ఉడా కాలనీ శివార్లలో ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై జూలై 24న పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్

నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న ఆరుగురిపై విజయనగరం 1వ పట్టణ పోలీసు లు కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపైఆకస్మికంగా దాడులు నిర్వహించేందుకు డ్రోన్సును విస్తృతం గా వినియోగిస్తున్నామన్నారు. ఇందులో భాగం గా జూలై 24న సాయంత్రం విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలోని కామాక్షినగర్, ఉడా కాలనీ శివార్లలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై డ్రోన్స్‌తో నిఘా ఏర్పా టు చేసామన్నారు. డ్రోన్స్ ప్రయోగించి, బహిరం గ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొన్నామన్నారు. వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులను విజయనగరం 1వ పట్టణ పోలీసులు కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ తెలిపా రు. నేర నియంత్రణలోను,శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, ట్రాఫిక్ నియంత్రణకు, జాతరల్లోను డ్రోన్సును విస్తృతంగా వినియోగించాలని, శివారు ప్రాంతాలపై డ్రోన్స్ ను వినియోగించి, నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ ఆదేశించారు.

## ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేలా




ఉద్యోగ మేలాలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు



**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 25 :** జీవీఎంసీ 57వ వార్డులో కాగితా పైడయ్య కళ్యాణమండపంలో

52, 56, 57వ వార్డులకి సంబంధించి, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మరియు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా ఉద్యోగ మేలా 2.0 లో భాగం సుమారు 11 కంపెనీస్తో ఉద్యోగ మేలా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేళకి అనేక మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డీ స్ ఓ చముందేశ్వర్రావు, ఏమొయ్మెంత్ ఆఫీసర్ అరుణ, రమేష్, 57వ వార్డ్ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ల కార్పొరేషన్ డైరెక్టార్, పెంటకోట అజయ్ బాబు, 56, 57వ కార్పొరేటర్స్ శరగడం రాజ శేఖర్, ముర్రు వాణి నానాజీ, 52వ వార్డ్ అధ్యక్షులు వై.తిరుమలరావు, వార్డ్ అధ్యక్షులు కర్తిక్ కుట్ట, గిరిరాజు, అంగటి మూర్తి, దాసరి శివ, సోమేష్ సురేష్, మదన్, తిరుపతిరావు, సుధ, జనసేన నాయకులు మడక గౌరీ, వుడి రాము, బీజేపీ నాయకులు మహీంద్రా, రాంబాబు అధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూలై 25 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## తహసిల్దార్ ను కలిసిన గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు

**అధ్యక్షుడు మొసియ తిరుపతిరావు, కార్యదర్శి వెంగడ నీలకంఠం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 25.** మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కోట శంకర్ రావు ను గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మొసియ తిరుపతి రావు, వెంగడ నీలకంఠం పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి, తహసిల్దార్ ను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ.. మండలంలో 23 పంచాయతీల గిరి ప్రజల స్థితిగతులను తహసిల్దార్ తెలియజేశామన్నారు. గ్రామాలో గిరిజన రైతులకు రెవెన్యూ పరంగా మంచి సేవలు అందించాలని, గిరిజనులకు తహసిల్దార్ గా తమ సేవలు ఎంతో అవసరమని తెలియజేశామని పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిని తహసిల్దార్ శంకర్రావు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.



## పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత "పోలీసు వెల్ఫేర్ డే"

- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 25 :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూలై 25న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీక రించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారా నికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలోభాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, పరిష్కరిం చేందుకు త్వరితగతిన చర్యలుచేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# మండల స్థాయిలో -రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో- గ్రాండ్ సక్సెస్

- ఇదే ఉత్సాహాన్ని గ్రామ స్థాయిలో కొనసాగించండి
- పార్టీ కమిటీల నియామకాలన్నీ కూడా వెంటనే పూర్తి చేయాలి
- వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- టెలీ కాన్ఫరెన్స్‌లో వైయస్ఆర్‌సీపీ ముఖ్య నేతలకు సజ్జల దిశానిర్దేశం

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 25** వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో%%, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..) చేపట్టిన కార్యక్రమం మండల స్థాయిలో గ్రాండ్ సక్సెస్ అయ్యిందని వైయంయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో కూడా కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కోఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కోఆర్డినేషన్), ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, అనుబంధ విభాగాలను సమన్వయం చేసే స్టేట్ సెక్రటరీలు, స్టేట్ జాయింట్ సెక్రటరీలతో పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

**టెలికాన్ఫరెన్స్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే...**

బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ (రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో%%, చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ) కార్యక్రమం చాలా బాగా జరుగుతుంది, అన్ని జిల్లాల నుంచి మంచి స్పందన వచ్చింది. టీడీపీ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేస్తున్నారు. మనం చేస్తున్న కార్యక్రమానికి ప్రజల్లో విపరీతమైన స్పందన వస్తుంది, కానీ టీడీపీ కార్యక్రమానికి ఎలాంటి స్పందన లేదు. తల్లికి వందనం అన్నారు లక్షలమందికి ఎగ్గొట్టారు, పైగా అరకొరగా వేశారు, ఆడబిడ్డ నిధి లేదన్న ప్రకటన కూడా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తీసుకువచ్చింది. మన అధ్యక్షుడు వైయస్ జగన్ గారు మన కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. పార్టీ పటిష్టతపై దృష్టిపెట్టడంతో పాటు ప్రజల్లోకి వెళుతూ వారిలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా మన కార్యక్రమం సాగుతోంది. లేని లిక్కర్ స్కామ్ పేరుతో అరెస్ట్ లు చేస్తున్నారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. మనం అంతా గట్టిగా నిలబడుతుండడం వల్ల మనల్ని కదిలించలేం అని కూటమి పార్టీలకు అర్ధమైంది. టీడీపీ కక్ష్యసాధింపు చర్యలు మన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవు

బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మండలాల్లో ఇప్పటివరకు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. గ్రామాల్లో కూడా ప్రారంభమైంది. ఈ నెలాఖరికల్లా మండల స్థాయి పూర్తికావాలి. మండలస్థాయిలో పూర్తిచేసిన వారు గ్రామస్థాయిలోకి వెళ్ళిపోయారు. నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేద్దాం. జాప్యం జరగకూడదు. విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళినప్పుడే పార్టీ బలోపేతం అవుతుంది. అవసరాన్ని బట్టి మండలస్థాయిలో పార్టీ పదవుల నియామకానికి వెసులుబాటు కల్పించాం. కమిటీల నిర్మాణంపై సీరియస్‌గా దృష్టిపెట్టాలి. పార్టీ కేంద్రకార్యాలయం నుంచి కూడా కోఆర్డినేషన్ ఉంటుంది. గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్‌కు కనెక్టివిటీ పెరగాలి. ఉత్సాహంగా పార్టీలో పనిచేసేవారిని గుర్తించి వారికి ప్రాధాన్యతనివ్వాలి. అనుబంధ విభాగాల నుంచి కమిటీలు త్వరగా పూర్తిచేయాలి. అన్ని కమిటీల నుంచి డేటా ప్రొఫైలింగ్ చేసి నెట్ వర్క్ పెంచుకుందాం. కమిటీలలో పనిచేసే వారు సమర్ధవంతంగా పనిచేసేలా ఉండాలి. అనుబంధ విభాగాల కమిటీలు కూడా త్వరగా పూర్తయితే పార్టీ కార్యక్రమాలు మరింతగా విజయవంతం అవుతాయని సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ క్యాడర్‌కు దిశానిర్ధేశం చేశారు.

# జెడ్పీ చైర్మన్లకు గన్‌మెన్లను కేటాయించాలి

- వైయస్ఆర్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి
- కృష్ణా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పల హారికకు పరామర్శ




**కృష్ణా జిల్లా: పెన్ పవర్, జూలై 25** జీవో నెంబర్-431 (Date:15-11-1997) ప్రకారం జడ్పీ చైర్మన్లకి తక్షణమే గన్‌మెన్లను కేటాయించాలని వైయస్ఆర్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కృష్ణా జిల్లా జడ్పీ చైర్‌పర్స్ ఉప్పాల హారికను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ..-స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వైయస్ఆర్‌సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది. నిన్నటి రోజున జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ప్రజా సమస్యల గురించి చర్చించకుండా విఫలమైన పవన్ సినిమా గురించి చర్చలు ఏమిటి.? ఈ ప్రభుత్వానికి రెండే కళ్ళు దోచుకోవడం-దాడులు చేయడం. వైయస్ఆర్‌సీపీ నేతల మీద దాడులు/అక్రమ అరెస్టులు/ నిర్బంధాలే ఈ ప్రభుత్వం ఎజెండా . అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలమైంది. ఎక్కడ మహిళ పూజింపబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అనే సామెత ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పు అనే విధంగా ఈ కూటమి పాలన లో జరిగిన ఈ సంఘటన నిరూపిస్తుంది అని తెలియపరిచిన సంఘటన ఇది...

**ఉప్పాల హారిక రాము దంపతులను పరామర్శ**

పెడన మండలం కూడూరు గ్రామంలో కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మీద ఇటీవల జరిగిన దాడి గురించి అడిగి తెలుసుకుని ఖండిస్తూ చైర్ పర్సన్ ను పరామర్శించి మేమంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి ,రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సహాయ కార్యదర్శి ఈపూరి రమేష్(ఆదం) ,సత్య సాయి జిల్లా పంచాయతీ రాజ్ రాష్ట్ర వింగ్ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డిగారి సురేష్ రెడ్డి , కృష్ణాజిల్లా వైయస్ఆర్‌సీపీ పంచాయతీ రాజ్ అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా ప్రథమ పౌరురాలుకే ఇలా జరిగిందంటే సామాన్య మహిళలకు ఈ కూటమి ప్రభుత్వంలో ఇంకా ఎటువంటి న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమాన పరుస్తూ భౌతిక దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిల్లీగవ కూడా పంచాయతీరాజ్కు విడుదల చేయకపోగా కేంద్రం నుంచి వచ్చిన నిధులను సైతం నాకేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయినా నీవు.. నీ సినిమాకి ఇచ్చిన విలువ కూడా నీ సొంత శాఖకు ఇవ్వకపోవడం నీకు ప్రజల పట్ల ఉన్న ప్రజాప్రతినిధుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రజలకు తెలుస్తోందని అన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి








**సింహాచలం, పెన్ పవర్, జూలై 25 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో శుక్రవారం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారులు మరియు దేవస్థానం అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనము పొందారు.

ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర సమాచారం కోరిన మంత్రి, ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అన్నదాన పథకం నాణ్యత, క్యూలైన్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ప్రత్యేక పూజల సమయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, దర్శనంలో సౌలభ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భక్తుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆలయ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఖచ్చితమైన నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఆలయ సేవలో ఉన్న సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దేవాలయాల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఉత్సవాల సమయంలో భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐవీఆర్ఎస్ విధానం అమలలోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయి. గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ పరిధిలోని ఆలయ పాలకవర్గాల నియామక ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

# మంత్రి లోకేష్ అసమర్ధతతో భ్రష్టుపట్టిన విద్యావ్యవస్థ

- మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఫైర్
- తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శైలజానాథ్
- కూటమి పాలనలో సంక్షోభంలో విద్యారంగం
- విద్యార్థుల జీవితాలతో చంద్రబాబు, లోకేష్ చెలగాటం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా అబద్ధాలు
- లోకల్, నాన్ లోకల్ పేరుతో లబ్ధిదారులను తగ్గించే కుట్రలు
- ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 25**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసమర్థత కారణంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత సాకె శైలజానాథ్ మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చివరికి విద్యార్థులకు ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపైన కూడా చంద్రబాబు, లోకేష్‌లు అబద్దాలు మాట్లాడటం వారి దిగజారుడుతనంకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మొత్తం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టి, ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు.

**ఇంకా ఆయనేమన్నారంటే...**

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంను నిర్వీర్యం చేస్తోంది. సాక్షాత్తు మంత్రి నారా లోకేష్ ప్రాతినిథ్యం వహిస్తున్న విద్యా వ్యవస్థలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆరు త్రైమాసికాలకు సంబంధించి రూ.4200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటితో పాటు హాస్టల్ ఫీజు (వసతి దీవెన) కింద రెండేళ్లలో రూ.2200 కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. మొత్తం ఫీజురీయింబర్స్ మెంట్, హాస్టల్ వసతి బకాయిలు కలిపి రూ. 6400 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీనిపై వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు' పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహిస్తే వైయస్ఆర్‌సీపీ పెండింగ్ పెట్టిపోయిన రూ.3500 కోట్ల బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని గతేడాది అక్టోబర్ 22న మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇదే నారా లోకేష్ మరో 5 నెలల తర్వాత మార్చి 22, 2025న వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూ.4271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిపోయిందని మరో లెక్క చెప్పాడు. దీంతోపాటు ఈ బకాయిలకు సంబంధించి ఇప్పటికే రూ.788 కోట్లు చెల్లించామని, మరో రూ.600 కోట్లు ఇటీవలే రిలీజ్ చేశామని మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామని ఎక్స్‌లోనే పొంతన లేకుండా మరో అబద్ధపు పోస్ట్ రాసుకొచ్చాడు. కానీ ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి ఒక్క రూపాయి కూడా బకాయిలుగా చెల్లించిన పాపాన పోలేదు.

**పెండింగ్ బకాయిలు చెల్లించిన వైయస్ జగన్:**

2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోతూ 16.73 లక్షల మంది విద్యార్థులకు రూ.1,778 కోట్లు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిపోతే, ఆ తర్వాత వచ్చిన వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వమే వాటిని చెల్లించింది. హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం వైయస్ జగన్ ప్రభుత్వం రూ.18,663 కోట్లు ఖర్చు చేసింది. వసతి దీవెన కింద గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రూ.4,275 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులను పట్టించుకున్న పాపానపోవడం లేదు. దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో రాష్ట్రంలో చదువుల విప్లవం మొదలైంది. ఎంతో మంది పేద విద్యార్థులు ఇంజినీరింగ్, డాక్టర్ వంటి ఉన్నత చదువులు చదువుకుని జీవితాల్లో స్థిరపడ్డారు. వైయస్ జగన్ హయాంలోనూ 2019-24 మధ్య పిల్లల చదువులకు ప్రభుత్వం అండగా నిలబడింది.

**32 లక్షల మందికి 'తల్లికి వందనం' పేరుతో మోసం:**

గతేడాది తల్లికి వందనం పథకం అమలు చేయకుండా విద్యార్థుల తల్లులను మోసగించిన కూటమి ప్రభుత్వం, ఈ ఏడాది కూడా 32 లక్షల మంది లబ్ధిదారులను కట్ చేసి అరకొరగా అమలు చేసింది. యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) లెక్కల ప్రకారం గతేడాదికి సంబంధించి ఒక్క విద్యారంగంలోనే ఈ ప్రభుత్వం రూ.13,112.82 కోట్లు బకాయిలు పెట్టింది. ఈ ఏడాది 54,94703 మందికి మాత్రమే తల్లికి వందనం చెల్లించింది. 32,47182 మందికి ఎగనామం పెట్టారు. పైగా ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి తీరా ఇచ్చే సమయానికి రూ.13 వేలే ఇస్తామని చెప్పారు. మరీ దారుణం ఏంటంటే చాలా మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.8 వేలు, రూ.9 వేలు కూడా జమ చేసేసి చేతులు దులిపేసుకున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగరకొట్టేదానికి ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది. లోకల్, నాన్ లోకల్ సమస్యల మీద హయ్యర్ ఎడ్యుకేషన్ ఇచ్చిన జీవో చూస్తే అదే అనుమానం కలుగుతుంది. వరుసగా నాలుగేళ్లు ఇక్కడ చదవకపోతే నాన్ లోకల్ అవుతారని చెప్పడం విడ్డూరంగా ఉంది. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇక్కడే చదవాలని చెబుతున్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుకుని ఇంటర్ చదువుల కోసం బయటకి వెళితే వారిని నాన్ లోకల్ గా పరిగణిస్తామని చెప్పడం మతిలేని చర్య.

**ఈశ్వరన్‌ను పరామర్శించేందుకే సింగపూర్ టూర్:**

ఒకపక్క విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు వేధింపులకు భయపడి చదువులు మానేస్తుంటే చంద్రబాబు మాత్రం జైల్లో ఉన్న తన పార్టనర్ ఈశ్వరన్‌ని పరామర్శించడానికి సింగపూర్ పర్యటనకి వెళ్తున్నాడు. ఆయనతో పాటు మంత్రి నారా లోకేష్, మంత్రి నారాయణ, టీజీ భరత్ కూడా సింగపూర్ వెళ్తున్నారు.

# తిరుపతి తొక్కిసలాటపై విచారణను నిర్వీర్యం చేశారు

**వాస్తవాలు వెలుగు చూడాలంటే సీబీఐ విచారణ జరిపించాలి**

**వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్**

**తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి**

**జ్యుడిషియల్ కమిషన్ నివేదికలో అసలు బాధ్యులను తప్పించారు**

**తూతూమంత్రంగా విచారణ జరిపి కిందిస్థాయి ఉద్యోగులను బలిచేశారు**

**చంద్రబాబు డైరెక్షన్‌లోనే కమిషన్ నివేదికను రూపొందించారు**

**ఈ నివేదికను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది**

**స్పష్టం చేసిన భూమన కరుణాకర్‌రెడ్డి**

**తిరుపతి: పెన్ పవర్, జూలై 25** ప్రభుత్వం అనుకూల అధికారులను కాపాడుకునేందుకు, వాస్తవాలు వెలుగు చూడకుండా ఉండేందుకు తిరుపతి తొక్కిసలాటపై జ్యుడీషియల్ విచారణను నిర్వీర్యం చేశారని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ తొక్కిసలాటకు బాధ్యులైన వారు సీఎం చంద్రబాబుకు అత్యంత సన్నిహితులు కావడంతో వారిని కాపాడేందుకు మొత్తం నివేదికనే నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి ఉద్యోగులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. ఈ ఘటనలో అసలు నిజాలు బయటకు రావాలంటే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**ఇంకా ఆయనేమన్నారంటే..**

వైయస్ జగన్ సీఎంగా ఉండగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా వీలైనంత ఎక్కువమంది భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పించాలన్న ఉద్దేశంతో శ్రీరంగపట్టణాన్ని ఆదర్శంగా తీసుకుని పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలను కల్పించడం జరిగింది. 23 మంది మఠాధిపతుల ఆశీర్వాదాలతో దేశంలోని హిందువులంతా గర్వించేలా రెండేళ్లపాటు అత్యద్భుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. ఆ రెండేళ్లు కూడా వైకుంఠ ఏకాదశికి ముందు రోజు రాత్రే పది రోజులకు టోకెన్లు ఇవ్వడం జరిగింది. దీంతో ఎలాంటి తొక్కిసలాట జరగుండా భక్తులు టోకెన్లు తీసుకుని నిర్విఘ్నంగా స్వామి వారి దర్శనం చేసుకుని వెళ్లిపోయారు. కానీ కూటమి ప్రభుత్వంలో టోకెన్ల పంపిణీ అడ్డగోలుగా జరిగింది. జనవరి 10,11, 12వ తేదీలకు మాత్రమే టోకెన్లు ఇస్తామని చెప్పారు. అక్కడున్న పరిస్థితిని చూసి మిగతా ఏడు రోజులకు టోకెన్లు ఇస్తామని ప్రొసీడింగ్స్‌లో చెప్పారు. టోకెన్ల పంపిణీలో కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో 6 మంది భక్తులు చనిపోగా, మరో 50 మందికిపైగా గాయపడ్డారు. జనవరి 9న తొక్కిసలాట జరిగిన ప్రాంతాలను సీఎం చంద్రబాబు సందర్శించి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఈవో, సీవీఎస్వో మీద తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం తిరుపతికి వచ్చి ఈ ఘటనకు టీటీడీ చైర్మన్, ఈవో, చైర్మన్‌ల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని నిర్ధారించి వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం నిందితుల తరఫున ఆయనే క్షమాపణలు చెప్పేసి వచ్చారు. ఈ దుర్ఘటనపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల నుంచి తీవ్రమైన ఆగ్రహావేశాలు పెల్లుబుకడంతో ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసింది.

**కావాల్సిన వారితోనే సాక్ష్యం ఇప్పించుకున్నారు**

జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయడానికి ముందే డెయిరీ ఫామ్ అధికారి హరినాథరెడ్డి, క్రైమ్ డీఎస్పీ రమణ కుమార్‌ని బాధ్యులను చేస్తూ సీఎం చంద్రబాబు సస్పెండ్ చేశారు. ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో గౌతమిలను మాత్రం బదిలీ చేసి వదిలేశారు. ఆరు నెలల తర్వాత ఇచ్చిన కమిషన్ నివేదిక చూస్తే విచారణ పేరుతో తమకు కావాల్సిన వారితోనే సాక్ష్యం ఇప్పించుకుని ప్రభుత్వమే రిపోర్టు రాసి వారితో ఇప్పించినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలించి నిన్న కేబినెట్ మీటింగ్‌లో తీసుకున్న నిర్ణయం చూస్తే అసలు నిందితులను వదిలేసి మేకలను బలిచ్చినట్టుగా ఉంది. ముందే అనుకున్నట్టుగా డెయిరీ ఫామ్ అధికారి హరినాథరెడ్డి, క్రైమ్ డీఎస్పీ రమణ కుమార్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ముందుగానే సిద్ధం చేసుకున్న స్క్రిప్టు ఆధారంగా హరినాథరెడ్డిని బలిచేసేందుకు ఆయన వైయస్ఆర్‌సీపీకి అనుకూలంగా పనిచేస్తున్నాడని గత ఆరు నెలలుగా ప్రచారం చేస్తూ వచ్చారు. తాము చెప్పాలనుకున్నదే ఆరు నెలల తర్వాత జ్యుడిషియల్ కమిషన్ ద్వారా చెప్పించారని ఎవరికైనా అర్థమవుతుంది. దురుద్దేపూర్వకంగా ఈ నివేదికను ఇచ్చినట్టుగా వైయస్ఆర్‌సీపీ భావిస్తూ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. చంద్రబాబు ఏర్పాటు చేసే కమిషన్లకు, వారిచ్చే రిపోర్టులకు ఇదొక కేస్ స్టడీ.

**మీటింగ్ ప్రొసీడింగ్స్ ప్రకారం చూస్తే..**

వైకుంఠ ఏకాదశికి సన్నద్ధత కోసం 21-12-2024 న నిర్వహించిన సమావేశంలో హరినాథరెడ్డికి టోకెన్లు ఇచ్చే కౌంటర్ దగ్గర నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఆయనతోపాటు సూర్యప్రకాశ్ అనే మరో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కి సైతం సమానమైన బాధ్యతలు అప్పగించారు. వీరితోపాటు క్యూలైన్లను పర్యవేక్షించే బాధ్యతలను లా అండ్ ఆర్డర్ విజిలెన్స్ (సీవీఎస్వో) విభాగానికి అప్పగించారు. వీరిని సమన్వయం చేసే బాధ్యతను జేఈవో గౌతమికి అప్పగించారు. లా అండ్ ఆర్డర్ చూడాల్సిన బాధ్యత సంబంధిత (సీవీఎస్వో) ఎస్పీదేనని ఆరోజు ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ని చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి ఘటనే ఒకటి జరిగినప్పుడు విచారణకు వచ్చిన సీనియర్ ఐఏఎస్ అధికారి చందనా ఖన్.. తొక్కిసలాటల ఘటనలకు ఈవోనే బాధ్యత వహించాలని తన నివేదికలో ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పారు. ఆలయ ఈవో సర్వాధికారాలు ఉన్న వ్యక్తిగా సమన్వయ సమావేశంలో ఎస్పీ, కలెక్టర్, రెవెన్యూ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. అంటే ప్రమాదం జరిగితే వారే బాధ్యులని కదా అర్థం. వారందర్నీ వదిలిపెట్టి కేవలం ఇద్దరి మీదనే క్రిమినల్ చర్యలు ఎలా తీసుకుంటారు? టోకెన్ల కోసం వచ్చిన భక్తులను నేరుగా క్యూ లైన్లలోకి వదలకుండా హోల్డింగ్ పాయింట్లు ఎందుకు ఏర్పాటు చేశారు? భక్తులు తొక్కిసలాటలో పడిపోయినప్పుడు అక్కడున్న పోలీస్ అధికారులు చోద్యం చూశారు. వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?